


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జూలై 8, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చే బాధ్యత.. గెలిపించే పూచీ నాదే

## త్వరలోనే అసెంబ్లీ ఎన్నికల్లోనూ 33% మహిళా రిజర్వేషన్లు

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం: సీఎం

## మంత్రి కొండా సురేఖతో కలిసి వనమహోత్సవం ప్రారంభం

హైదరాబాద్: త్వరలోనే నియోజకవర్గాల పునర్విభజనతో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 153 అసెంబ్లీ సీట్లకుగాను 50 సీట్లు అంటే 33 శాతం మంది ఆడబిడ్డలు ఎమ్మెల్యేలు అవుతారని చెప్పారు. 33 శాతం సీట్లకు ఇంకో 10 సీట్లు కలిపి మొత్తం 60 సీట్లను ఆడబిడ్డలకు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. మంచిపనులు చేసి పేరు తెచ్చుకొనే మహిళలను గుర్తించి ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడమే కాకుండా వారిని గెలిపించే పూచీ కూడా తనదేనన్నారు. సోమవారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుద్రాక్ష మొక్కను నాటడం ద్వారా వనమహోత్సం-2025 కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

**ఇంటింటా రెండేసి మొక్కలు..**

తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని.. దీన్ని స్వాగతిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ కోవలోనే రాష్ట్రంలోని తల్లులంతా వారి పిల్లల పేరుతో ఇళ్ల ఆవరణలో రెండేసి మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలను

(మిగతా 2వ పేజీలో)





# గొర్రెలు.. బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి?

## తనకు కేటాయించిన శాఖలపై మంత్రి అసంతృప్తి

కరీంనగర్ జిల్లా: తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కింద ఇచ్చిన శాఖలపై శ్రీహరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు ఇచ్చిన శాఖలన్నీ గందరగోళంగా ఉన్నాయి.ఇది అదృష్టమో, దురదృష్టమో తెల్వదు.పదేళ్లలో ఆగమైన శాఖలను నాకు ఇచ్చారు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది.ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయి.యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి..? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని వ్యాఖ్యానించారు.



# 10న రాష్ట్ర మంత్రివర్గ భేటీ

హైదరాబాద్: ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 10న మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. విధానపరమైన అంశాలపై ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడానికి ప్రతి నెలా రెండు పర్యాయాలు మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ సమావేశాన్ని నిర్వహించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల

(మిగతా 2వ పేజీలో)



# అన్నదాతలపై కేంద్రం శీతకన్ను



# అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?.. సర్కార్‌పై బిజెపి చీఫ్ ఫైర్



# కెసిఆర్ కుటుంబంపై కాంగ్రెస్ కు ఎందుకంత ప్రేమ? బండి

# నెలాఖరులో కాళేశ్వరం నివేదిక



## ఇప్పటికే 115 మందిని విచారించిన కమిషన్ కమిషన్‌కు చేరిన నాటి మంత్రివర్గ నిర్ణయాలు

## అధికారులతో పాటు ఇప్పటికే హాజరైన మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు ఈటల, హరీష్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటుచేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదికను దాదాపు సిద్ధం అయినట్లు తెలిసింది. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి కమిషన్ తన నివేదికను అందజేయనున్నట్లు అధికారవర్గాల సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సాంకేతిక తప్పిదాలు, నాణ్యతాలోపాలు, అవినీతిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జస్టిస్ ఘోష్ నేతృత్వంలో కమిషన్ ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఈ కమిషన్ ఏర్పాటు అయిన తర్వాత సుదీర్ఘకాలంపాటు ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం అయితే ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలతో పాటు అప్పటి ప్రభుత్వంలో నిర్ణయాలకు బాధ్యులైన వారిని మొత్తంగా ఇప్పటి వరకు 115 మందిని విచారించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై

(మిగతా 2వ పేజీలో)

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?

## మేము అధికారంలో ఉన్నప్పుడు రేవంత్‌లా లేకి పనులు చేయలేదు



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం

రేవంత్ పాలనలో నీళ్లు ఆంధ్రాకు..నిధులు ఢిల్లీకి

హరీశ్‌రావు వ్యంగ్యాస్త్రాలు

కెటిఆర్, హరీశ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మెదక్ జిల్లాకుచెందిన పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్యకర్తలు

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..

# హైదరాబాద్‌కి చెందిన కుటుంబం సజీవ దహనం

రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు

కారులోనే నలుగురు మృతి

మృతులంతా హైదరాబాద్ నగరవాసులు



# నేడు తెరుచుకోనున్న శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు

## అధికార యంత్రాంగం సమాయత్తం

## 881 అడుగులకు చేరిన నీటి మట్టం

## ఆలమట్టి, నారాయణపూర్ గేట్లు బార్లా

నాగర్‌కర్నూల్ : కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మ బిరబిరా పరుగులు పెడుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. పూర్తి స్థాయిలో ప్రాజెక్టు నిండడానికి మరో నాలుగు అడుగుల మేర అవసరం ఉండగా మంగళవారం మధ్యాహ్నానికి మరో రెండు అడుగుల మేర వరద నీరు చేరే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం నీటి మట్టం 881 అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం పెరుగుతుండడం, ప్రస్తుతం ప్రాజెక్టులోకి

(మిగతా 2వ పేజీలో)



# బయోడైవర్సీ చెట్లను నరికిన వారిని కఠినంగా శిక్షించాలి:సిసిఎస్

**వందల ఏళ్ల నాటి చెట్లు నరికిన బిల్డర్**

**బిల్డర్ కు కొమ్ముకాస్తున్న మాజీ కార్పొరేటర్**

**బయోడైవర్శి నిబంధనలు గాలికి**

**కేసులు లేవు,నామమాత్రపు జరిమానా**

**చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు**








మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్, జులై 7:వందల సంవత్సరాల నాటి మర్రి,తాటి చెట్లను నరికేసి జీవరాశుల మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డికోరారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.చెట్లను కాపాడాలని అడ్డగోలుగా వృక్షాలను నరికేసి జీవరాశుల మృతికి కారకులైన ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దని అటవీ చట్టాల ప్రకారం పెద్ద మొత్తంలో జరిమానాలు విధించి కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు కొండగళ్ల అశోక్,కందుల సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి,సత్యనారాయణ, ఉపేందర్, శారదాంబ,సరోజిని,వరలక్ష్మి,రాధిక,సుశీల,శైలజ, విజయ,వాణి తదితరులు పాల్గొన్నారు. బిల్డర్ కు కొమ్ముకాస్తున్న మాజీ కార్పొరేటర్..... వందేళ్ళ చరిత్ర కలిగిన బయోడైవర్సి చెట్లను తెగ నరికిన బిల్డర్ కు ఏఎస్ రావు నగర్ డివిజన్ కు చెందిన ఓ మాజీ కార్పొరేటర్( ప్రస్తుతం బిల్డర్ గానూ వ్యవహరిస్తున్నారు) కొమ్ముకాస్తున్నట్లు సమాచారం. తన పలుకుబడి,పరపతిని ఉపయోగించి బిల్డర్ పై ఎలాంటి కఠినమైన కేసులు లేకుండా కేవలం 20 వేల రూపాయల అపరాధ రుసుముతో మమ అనిపించారని తెలుస్తోంది.బయోడైవర్సీ నియమ నిబంధనల ప్రకారం ఎన్నో జీవరాసులకు ఆవాసం లేకుండా చేసి చెట్లను దగ్గర నరికిన వారిపై అటవీ శాఖ అధికారులు పలు సెక్షన్ల కింద కేసుల నమోదు చేసి,లక్షల్లో జరిమానా విధించాల్సిన ఉంది.అటవీ శాఖ అధికారులు నిబంధనలు గాలికి వదిలేసి కేవలం 20 వేల రూపాయల జరిమానా వేసి చేతులు దులుపుకున్నారు.అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తామంతా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి ఆందోళన చేయాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు.సామాన్యుడు తప్పనిసరి పరిస్థితుల్లో చెట్లను నరికితే తమ ప్రతాపాన్ని చూపించే అటవీశాఖ అధికారులు ఇక్కడ ఎందుకు మిన్నకున్నారని వారు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి బయోడైవర్సీ చట్టం తెగ నరికిన బిల్డర్ పై,బిల్డర్ కు వత్తాసు పలుకుతున్న నాయకులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

ప్రత్యేక ప్రతినిధి జూలై07 :( వార్త మిర్రర్ ) : ఎమ్మార్పీఎస్ 31వ, ఆవిర్భావ వేడుకలను సోమవారం. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కేంద్రం లో ఎమ్మార్పియస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేదులకను, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని కేకు కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జులై 07, 1994న ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ఏర్పడి దేశ వ్యాప్తంగా విస్తరించి 31 ఏళ్లు పూర్తి చేసుకుందన్నారు. అంతే కాకుండ, ఒక్కప్పుడు కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గు పడే దళిత, గిరిజన, బహుజన జాతులు తమ తమ కులాన్ని పేరు చివరన పెట్టుకొని ఆత్మగౌరవంగా చెప్పుకొనే స్థాయికి తీసుకువచ్చిన ఘనత మందకృష్ణ మాదిగ దే అని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఒక్క కుల సంఘమై ఏర్పడి ఎన్నో రాజీలేని పోరాటాలు చేసి ఏ రాష్ట్రంలో లేని పధకాలను సాధించి పెట్టింది. ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగుల పెన్షన్లు, వృద్ధులు, వితంతుల పెన్షన్లు, ఎస్సీ ఎస్టీ, అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించడం, ఎస్సీ, ఎస్టీ,ల ఉద్యోగ రంగాలలో ప్రమోషన్ ఇవన్నీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం వల్లనే అమలవుతున్నయని అన్నారు. మందకృష్ణ నాయకత్వంలో ఏప్రిల్ 14, 2025న రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరిగిందన్నారు. ఈ




కార్యక్రమంలో ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ , కో ఇంచార్జీ దుప్పల్లి అనిల్ , ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి, ఎమ్మార్పియస్ జాతీయ నాయకులు కందుల శంకర్, మాజీ ఎంపిపి గంధమల్ల అశోక్ , సీనియర్ నాయకులు మోత్కూరి ఐలయ్య , మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య , ఎం ఈ ఎఫ్ నాయకులు చిలుకు స్వామి , మండల కన్వీనర్ తుడుం గణేష్ ,సీనియర్ నాయకులు తిప్పారపు మల్లేష్,కందుల స్వామి , పర్రె రమేష్ ,కోనాపురం నాగరాజు ,భువనగిరి లక్ష్మణ్ , కంతి మహేందర్ , పుట్టల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**శాంతిఖనిపై జేఏసీ గేట్ మీటింగ్**



మందమర్రి జూలై 7: వార్త మిర్రర్ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తలపెట్టిన జూలై 9 సార్వత్రిక సమ్మెలో అన్ని రకాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ప్రతినిధులు కోరారు. సోమవారం ఏరియా లోని శాంతిఖని పై జరిగిన గేటు మీటింగ్ లో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈనెల 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ సభ్య సంఘాల నేతలు ఏఐటీయూసీ నుంచి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, టీబీజీకేఎస్ నుంచి వెంకటరమణ, ఐఎన్టీయూసి నుంచి కుక్కల ఓదెలు, సీఐటీయూ నుండి సాంబారు వెంకటస్వామి లు మాట్లా డుతూ.. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను కేంద్రం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించాలన్న ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ ల పేరుతో కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడంతో పాటు కార్మికుల హక్కులను హరించేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ సార్వత్రిక సమ్మెలో శాంతిఖని నుంచి ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమ్మె రోజు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు దాసరి తిరుపతి గౌడ్, బియ్యాల వెంకటస్వామి, జె. ప్రవీణ్ కుమార్, హనుమంతరావు, దాడి రమేష్, మిట్టపల్లి రమేష్, రత్నం ఐలయ్య, శ్యామ్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

# మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 07 : చౌటుప్పల్ మండలంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవం దినోత్సవ వేడుకలు అలాగే మందకృష్ణ మాదిగ గారి 61 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ జాతికి దొరికిన ఒక గొప్ప వరమని ఇలాంటి వ్యక్తి మాదిగ జాతిలో మళ్లీ పుట్టకపోవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు పోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహజన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ దేవేందర్,ఎస్సీ ఎస్టీ బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము మాదిగ,మాదిగ జర్నలిస్ట్ పోరం జిల్లా కన్వీనర్ ఉదరి శ్యాంసుందర్ మాదిగ, చౌటుప్పల్ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, బోయ దేవేందర్, ఆల్మాస్ పేట కిష్టయ్య, సుక్క అర్జున్, మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రగోని శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## లార్డ్స్ స్కూల్ డైరెక్టర్ అనురాధకు ఘన నివాళి

వార్త మిర్రర్ : బాలాపూర్ : బడంగ్ పేట్ లోని లార్డ్స్ పాఠశాల డైరెక్టర్ బెర్లు అనురాధ యొక్క రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ అనురాధ గారి ఆశయాలను సాధించే ప్రయత్నం ఎల్లప్పుడూ కొనసాగాలని అన్నారు...పాఠశాల వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అనురాధ గారి మరణం తీరని లోటని, ఆమె ఆత్మ కు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాళ్ళు రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఇచ్చిన హామి పై చర్చించాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ రాంచందర్‌రావుకు వినతి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జులై 7 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామి లను విస్మరించిందని హామీలు నెరవేర్చేవిదంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ సోమవారం బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుకు తెలంగాణ ఉద్యమకారుల కమిటీ జేఏసీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. తాము 12 సంవత్సరాలు తెలం గాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశామని, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ల సమయంలో 250 గజాల స్థలం, పెన్షన్ తో పాటు కేసులను ఎత్తివేస్తామని హామి ఇచ్చిందని ఇచ్చిన హామీలను నెరవేర్చే విదంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. వినతి పత్రం అ అందజేసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ చైర్మన్ బండి రమేష్, సభ్యులు వెంకటేష్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేటి యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

**యువత తమ జీవితాలు బాగుపడాలన్న...**

**మీ కుటుంబం వీధిపాలు కావాలన్నా మీ చేతుల్లోనే ఉంది**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని. స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ తెలిపారు, ముఖ్యంగా మీ జీవితాలు బాగుపడాలన్న... మీ కుటుంబం వీధిపాలు కావాలన్నా ఇంటర్మీడియట్ స్థాయిలోనే ఒక మలుపు ఉందని అన్నారు, బుద్ధిగా చదువుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటే వారి జీవితం బాగుపడుతుందన్నారు, మీ క్షణిక సుఖాల కోసం, చెడు స్నేహితుల వల్ల మాదకద్రవ్యాలకు అలవాటు పడి మీ కుటుంబాన్ని వీధిపాలు చేయొద్దని తెలిపారు, మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అన్నారు. యువత డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతోపాటు అది ఒక వ్యసనంగా మారి, లేరా ప్రవృత్తి వైపు దారితీస్తుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని తెలిపారు నేటి యువత మన కుటుంబం పై భరోసాగా ఉండాల్సిన సమయంలో ఇలాంటి దురాలవాట్లుకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు, మన కుటుంబాన్ని మనం పోషించుకోవడం మన బాధ్యతగా యువత తెలుసుకోవాలని అన్నారు



## ఒత్తిడిని అధిగమించేందుకు యోగా దివ్యౌషధం

**:::యోగ మాస్టర్ కొంపెల్లి రమేష్ కుమార్**

మందమర్రి జులై 7: వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రస్తుత యాంత్రిక జీవనంలో మానవులు ఎదుర్కొంటున్న తీవ్ర ఒత్తిడిని అధిగమించేందు కు యోగ దివ్య ఔషధమని ప్రతి ఒక్కరు యోగాను సాధన చేసి ఒత్తిడిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాల ని ప్రముఖ యోగ మాస్టర్ కొంపెల్లి రమేష్ కుమార్ కోరారు. పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మద్ది శంకర్ యోగా సాధనలో బాగంగా చేస్తున్న ప్రతి రోజు 108 సూర్య నమస్కారాలు సోమవారం నాటికి వంద రోజులకు చేరడంతో ఆయనను అభినందించి మాట్లాడారు. ప్రతిరోజు 108 సూర్య నమస్కారాలు యోగాసనాలు వంద రోజులు పూర్తి చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. శంకర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు యోగాను ఆచరించా లన్నారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించు కోవచ్చని ఒత్తిడిని జయించ వచ్చని తద్వార సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని ఆన్నారు. యోగాలో బాగంగా సూర్య నమస్కారాలు,ఇతర యోగా ఆసనాలను ప్రతి ఒక్కరు ఆచరించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చున్నారు. ఈ సందర్భంగా 108 సూర్య నమస్కారాలు వందరోజులు పూర్తిచేసిన మద్ది శంకర్ ను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్లు వెంకటేష్, లక్ష్మణ్, రమేష్, ఓం ప్రకాష్ లు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అక్రమ వెంచర్లపై బీజేపీ ఆగ్రహం

### ప్రజావాణి లో అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన రామకృష్ణారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 7 ... బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చట్టబద్ధంగా అనుమతులు లేకుండానే అనేక అక్రమ వెంచర్లు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, బీజేపీ ఈ అంశంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బాలాపూర్ రెవెన్యూ సర్వే నంబర్లు 272, 275, 276, 277, 278, మరియు బాలాపూర్ రెవెన్యూ సర్వేనెంబర్ 90, మల్లాపూర్ సర్వే నంబర్ 59, అలాగే నాదర్గుల్, బడంగ్‌పేట్, గుర్రం గూడ, మామిడిపల్లి ప్రాంతాల్లో ప్లాటింగ్, నిర్మాణాలు జరుగుతున్నట్లు బీజేపీ ఆరోపిస్తోంది. స్థానికులు అనేక మార్లు బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎటువంటి స్పందన లేకపోవడంతో అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ప్రజల్లో ఆగ్రహం పెరిగిపోతోంది. కమిషనర్ ఈ అక్రమాలకు పరోక్షంగా ప్రోత్సాహం ఇస్తున్నారని ప్రజల అభిప్రాయం.ఈ నేపథ్యంలో బీజేపీ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ప్రత్యేకంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూబడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ వెంచర్లు ప్రజల భద్రతకు, మౌలిక వసతుల పరిరక్షణకు పెద్ద ప్రమాదం. చట్టం తప్పిన నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కమిషనర్ నిర్లక్ష్యాన్ని కూడా విచారించాలని అధికారులను కోరుతున్నారు అని అన్నారు.అంతేకాక,ఈ అక్రమాలపై పాలకులు, అధికారులు తక్షణం స్పందించకపోతే బీజేపీ ప్రజల అండతో ఉద్యమబాట పడేందుకు వెనుకాడదు అని ఆయన హెచ్చరించారు.

# ప్రతి పేదవాడికి సహాయం చేయడమే ఐక్యత పౌండేషన్ లక్ష్యం

### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి జూలై 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినకంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ కల్వకుర్తి మరియు పరిసర ప్రజలందరికీ అందుబాటులో, అనుగుణంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను సద్వినియోగం చేసుకోవాలని, కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన వాళ్ళందరికి కూడ కంటి శస్త్ర చికిత్స గురించి అవగాహన కల్పిస్తు, కంటి వైద్య శిభిరం అవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేల ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తూ,సోమవారం సుమారుగా 700మందికి పైగా ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సందర్శించగా,550 కి పైగా కంటి పరీక్షలు నిర్వహించామని,వారిలో 350 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేశామని,కంటి శుక్లాల సర్జరీకి 30 మందికి ఉన్నారనీ వారికి రేపటి నుండి సర్జరీల ప్రక్రియ ప్రారంభిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,యూసఫ్ బాబా,మల్లయ్య,గణేష్,శ్రీపతి,శేఖర్,రవి,యాదయ్య,శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ లో నెలకొన్న సమస్యలపై శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడే తో కలిసి పాదయాత్ర చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే, డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గోపినగర్, నెహ్రూనగర్, లింగంపల్లి, పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు. బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్ . కార్పొరేటర్ మాట్లాడుతూ.. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు, పలు కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్, పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు, అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష, ఏఎమ్ఎచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, యు బీ డీ మేనేజర్ విక్రమ్ చంద్ర, యు బీ డీడిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, యు బీ డీ ఏంటమలజీ ఏఈ తనూజ, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్, సురేష్, కృష్ణ, యు బీ డీ సూపెర్వైసర్ గోపాల్, ప్రభాకర్, రేణు, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాల బిక్షా కాదు విద్యార్థుల హక్కు

**విద్యార్థుల స్కాలర్షిప్ లపై ఆర్ యస్ కాంగ్రెస్ దోందు దోందే**

**విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయి**

**పట్టణంలో భారీ ర్యాలీ ధర్నా**

**ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్**



మిర్యాలగూడ జూలై 7:హ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటీ శంకర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల కాలంగా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ అనేది ఆర్థికంగా వెనుకబడిన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అవకాశాలను అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అది ఎవరి బిక్ష కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఉన్నత విద్య అందుకుని సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండటం ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు గత 6 సంవత్సరాల నుండి రూ.8,000 కోట్లపై ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఈరాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన విద్యార్థులకు స్కాలర్షిప్స్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. భారత దేశంలోనే విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రమన్నారు. ప్రజాపాలన పేరుతో మాయ మాటలు చెప్పుతూ కాలం గడుపుతుందన్నారు. అదేవిధంగా స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నాయన్నారు. సమ స్యపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించు కోవాల్సిన అవ సరం ఉందన్నారు. సకాలంలో స్కాలర్షిప్స్ రాక విద్యా ర్థుల జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంద న్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ సకాలంలో చెల్లించకపోతే, విద్యార్థులు కళాశాల ఫీజులను స్వంతంగా చెల్లించలేక, విద్యను మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుందన్నారు. సంవత్స రాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఆలస్యం కావడంతో లక్షలాది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు అప్పులు తీసుకోవడం లేదా పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేయడం వంటి కఠిన ఎంపికలను ఎదుర్కొన్నారన్నారు, ఇది వారి విద్యా నాణ్యతను దెబ్బతీసింద న్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంద న్నరు. ప్రభుత్వం స్కాలర్షిప్‌లను విడుదలలో పారదర్శకత లేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతు న్నారన్నారు. ప్రభుత్వం యొక్క నీతి లేని రాజకీయ వైఖరిని బహిర్గతం చేస్తుందన్నారు. విద్యా సంస్థలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. ఫీజు రియం బర్స్మెంట్ నిధులు సకాలంలో చెల్లించకపోతే, కళాశాలలు విశ్వవిద్యాలయాలు ఆర్థిక సంక్షోభంలో ఒరిగిపోతాయన్నారు. విద్యా నాణ్యతను దెబ్బతీస్తుంది, ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం అవుతాయనీ మౌలిక సదుపాయాల అభివృద్ధి స్తంభిస్తుందన్నారు. ఈ విధంగా ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యా వ్యవస్థ మొత్తాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తుందన్నారు. అంతేకాక సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయ న్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఎక్కువగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం తీసుకురావడం జరిగిందన్నారు. నిధులు ఆలస్యమవడం వల్ల విద్యార్థులు విద్యా అవకాశాలను కోల్పోతారు, సామాజిక ఎదుగుదలను అడ్డుకుంటుందన్నారు. ప్రభుత్వం సామాజిక న్యాయ హామీలను ఒక ఊహాజనిత ఆలోచనగా మార్చేస్తుందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం అనేది ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థత, స్పష్టంగా కనబడుతుందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్ డివిజన్ అధ్యక్షులు జగన్నాయక్ జిల్లా కమిటీ సభ్యులు సుమాన్, ప్రసన్న, సంపత్, డివిజన్ ఉపాధ్యక్షుడు అనిల్, డివిజన్ కమిటీ సభ్యులు అఖిల్, కోటేష్, సాయి, మణి, బన్నీ, తరుణ్, కిరణ్, వెంకటేష్, రఘు పాల్గొన్నారు.

# బోర్డుకే పరిమితం... ఆటలకు ఆటంకం




వార్త మిర్రర్ మల్యాల ప్రతినిధి (జూలై 7): యువతను, చిన్నారులను ఆటలవైపు మళ్లించాలి. వారిని శారీరకంగా,మానసికంగా బలంగా తీర్చిదిద్దాలనేది తెలంగాణ క్రీడా ప్రాంగణాల ముఖ్య లక్ష్యం. అయితే క్షేత్రస్థాయిలో వాటిని ఏర్పాటు చేసిన విధానం తీరును చూస్తే ఈ లక్ష్యాన్ని చేరుకుంటామనే భరోసా కనిపించడం లేదు. మల్యాల మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా ఉన్నాయి. రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటుచేయగా.. నిర్వహణ అటకెక్కింది. మండలంలోని మద్దుట్ల గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో అడ్డుగా ముళ్ల పొదలతోపాటు పిచ్చిమొక్కలతో అధ్వానంగా తయారైంది. భూమిని మంచిగా చదును చేసి,ఖోఖో, వాలీబాల్, కబడ్డీ కోర్టులు ఏర్పాటు చేసి, క్రీడా పరికరాలు అందుబాటులో ఉంచాలని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వాముల వారిని దర్శించుకున్న ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 7 ...సోమవారం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వాముల వారిని దర్శించుకున్న పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ,గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగ రెడ్డి , వనస్థలిపురం గణేష్ దేవాలయం వైస్- చైర్మన్ శ్రీ మిట్టా రామ్మోహన్ , కోట సుదర్శన్ రెడ్డి నరసింహారెడ్డి తదితరులు దర్శనం చేసుకున్నారు



# యాదగిరిగుట్ట ధర్మకర్త మండలి చైర్మన్ నరసింహమూర్తికి ఘన సన్మానం

**నరసింహమూర్తి షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న బద్దం ధనుంజయ్ గౌడ్ ు మిత్ర బృందం**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి: యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో యాదగిరిగుట్ట దేవాలయ ధర్మకర్త మండలి చైర్మన్ నరసింహమూర్తి షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొని ఘనం గా సన్మానించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, మాజీ సిటీ లైబ్రరీ చైర్మన్ సామ కృష్ణారెడ్డి, కరాటే డైరెక్టర్ ఆర్ కె సుభాష్, ప్రముఖ శివాని హెూటల్స్ గ్రూప్ అధినేత శివాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ నరసింహమూర్తి ప్రజల క్షేమం కోసం, రాష్ట్ర, దేశ ప్రజల ఆరోగ్యం, శాంతి, ప్రజలకు అష్ట ఐశ్వర్యాలు కలగాలని, ఎన్నో పూజలు, యజ్ఞలు, హెూమాలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కోరుకున్నారని అన్నారు. 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలిపారు





# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ హర్షణీయం

**భగీరథ ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షులు మార్గ సురేష్ సగర -నవీన దంపతులచే ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాక్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా భగీరథ ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్ మాట్లాడుతూ మార్క సురేష్ సగర ను మా నారాయణపూర్ గ్రామంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణీ చేయాలని అడిగిన తక్షణమే స్పందించి మా గ్రామంలో స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టినందుకు అభినందిస్తున్నామని తెలిపారు. మాజీ ఎస్ఎంసి చైర్మన్ వెంకటేష్, మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్, గోల్లూరి బిక్షపతి, ఉప్పల ఆంజనేయులు, లోకనాథం, గునిగంటి రాజు, రిపోర్టర్ సింగం కృష్ణ, బలుగూరి శివ, ప్రధానోపాధ్యాయులు జి మాధవరెడ్డి, ఉపాధ్యాయులు ధనమ్మ, అనిత, సవిత తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థిని ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి మిరియాల ప్రీతం ఆర్థిక సాయం...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పిఎస్ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిల్వర్ ఓక్స్ స్కూల్ బాచుపల్లి లో నిర్వహించిన 23వ వార్షికోత్సవ సంబరాలకు హాజరైన మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతం లు పిఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులను వాళ్ళ పనితీరును మెచ్చుకుని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థినీ ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి 1,25,000 కాలేజ్ ఫీజు ను చెక్కు ద్వారా సంస్థ చైర్మన్ పి.శ్రీనివాస్ కి అందజేశారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, సమాజ సేవ చేయాలనీ సూచించారు. తమ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ కె నాగేశ్వర్, టర్బో మధు, పరదేశి నాయుడు, సాయి పిఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన తాళ్ళవీరప్పగూడెం రైతులకు సత్వరం న్యాయమందించాలి



మిర్యాలగూడ/దామరచర్ల, జూలై 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామపరిధిలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి భూములు ఇచ్చిన తాళ్ళవీరప్పగూడెం గ్రామ రైతులకు సత్వరం న్యాయం చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు కోరారు. సోమవారం మాజీ ఎంపీటీసీ రాయికింది సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ మొదటగా స్టేషన్ నిర్మాణ ప్రతిపాదన వచ్చినప్పుడు అప్పటి ఎమ్మెల్యేగా ముందుండి ఈ ప్రాంత నిరుద్యోగ యువతి , యువకులకు ఉపాధి కల్పించే విధంగా ప్రాంత సంపూర్ణ అభివృద్ధి కొరకు భూసేకరణ చేపట్టి ఎక్కడ ఎలాంటి అవాంతరాలు లేకుండా రైతులందరిని ఒప్పించి వారి సాగు భూములు ఇప్పించడం జరిగిందన్నారు. ఒక గ్రామపంచాయతిని పూర్తిగా వారి భూములు, ఇళ్లు తీసుకొని ఖాళీ చేయించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద వారికి శాంతినగర్ గ్రామంలో వారికి ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా తాళ్ళవీరప్పగూడెం గ్రామంలో ప్రజలు , రైతులు ఆరోజు భూసేకరణకు అభ్యంతరం తెలిపితే అప్పటి విద్యుత్ శాఖ మంత్రి,జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి, ఇప్పటి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలతో స్వయంగా గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి స్టేషన్ రావటం వల్ల అందరికీ లాభం జరుగుతుంది, పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని చెప్పి భూసేకరణ చేయించామని ఇప్పటి పాలకులు ఇవేమీ తెలియకుండా ఏదో కొద్ది మందికి ఉద్యోగాలు కల్పించి మిగతా వారిని పట్టించవకోవటం లేదనీ అవసరమైతే ఒక ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్ళి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని సియం రేవంత్ రెడ్డిని సైతం కలిసి ఈ ప్రాంత ప్రజలకు రావలసిన ప్రయోజనాలను, స్టేషన్ నిర్మాణం చేపట్టి నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చదాకా వదిలిపెట్టే ప్రశక్తే లేదని స్పష్టం చేశారు.కార్యక్రమములో దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి. యూసుఫ్, అంగోతు హాతీరాం నాయక్, కటికం సైదులురెడ్డి, సోము సైదిరెడ్డి, దారగని వెంకటేశ్వర్లు, కొనకంచి సత్యనారాయణ, కొనకంచి నర్సయ్య, నల్లబద్దీ సైదయ్య, గోవిందు, కందుల నాగిరెడ్డి, ప్రకాష్ నాయక్, పర్షియా నాయక్, లి0గిరెడ్డి, హానిమి రెడ్డి, నేనావత్ బాలునాయక్, కొటియ నాయక్, వినోద్ నాయక్,అనిల్ నాయక్, సురేష్ నాయక్, గ్రామ ప్రజలు, రైతులు, యువకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఇసుక లోడింగ్ కు అనుకూలంగా లేని ఇసుక రీచ్ ల నుండి అనుకూలంగా ఉన్న రీచులకు బదిలీ చేయాలి

### ఆటోనగర్ ఇసుక లారీ అసోసియేషన్ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ (టీజీ ఎండిసి) అధికారికంగా లోడింగ్ నిర్వహిస్తున్నటువంటి ఇసుక రీచులలో లారీ యజమానులు ఆన్లైన్ లో బుక్ చేసుకున్న డీడీలు కావచ్చు,బల్క్ డీడీలు కావచ్చు వర్షాకాలం కారణంగా సదరు రీచ్ లలో లోడింగ్ లేక మన లారీలు నాలుగైదు రోజులు అక్కడే ఉండవలసి వస్తుంది తద్వారా లారీ డ్రైవర్లు అక్కడ కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సుర్విరాజు గౌడ్ దృష్టికి రాగానే ఈరోజు (టి జి ఎం బి సి) ఎండి భవేష్ మిశ్రా గారిని కలిసి అట్టి ఆర్డర్లను లోడింగ్ కు అనుకూలమైన రీచులకు ట్రాన్స్ఫర్ చేయాలని కోరడం జరిగింది,దానికి సానుకూలంగా స్పందించిన ఎండి వెంటనే లారీ యజమానులు కోరిన విధంగా ట్రాన్స్ఫర్లు చేయడం జరిగింది అదేవిధంగా వర్షాకాలం నెపంతో అడ్డగోలుగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎండి కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి లగోని అంజయ్య గౌడ్, గోధుమగడ్డ జంగారెడ్డి, ఆవుల వెంకటేష్ యాదవ్, మల్లారెడ్డి, అంతటి నరేష్ గౌడ్, సర్వే మహేష్ గౌడ్, గుడ్డేటి మల్లేష్ యాదవ్, మహేష్ గౌడ్, గిరి యాదవ్ అసోసియేషన్ నాయకులు మరియు ఇసుక లారీల యజమానులు పాల్గొన్నారు

## వైద్యనగర్ నార్త్ కాలనీలో రోడ్లు డ్రైనేజీ పనులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు

### వైదేహి నగర్ నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోగుల రాంబాబు



ఎల్బీనగర్, 7 జులై ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి 2025, 2, 25 వ తేదీ జల మండలి ఎండి అశోక్ రెడ్డి ని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులతో కలిసి, నియోజకవర్గంలోని వివిధ డివిజన్లోని వివిధ కాలనీలలో ఇబ్బందిగా ఉన్న డ్రైనేజ్ సమస్యలను గురించి వివరించి కాలనీలలో కొత్త డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు వాటి మంజూరు గురించి వారికి వినతిపత్రం అందజేశారు. దానిలో భాగంగా బియన్ రెడ్డి డివిజన్ పరిధి లోని వైదేహి నగర్ నార్త్ కాలనీలో రోడ్ నెంబర్ 12/1లో ప్లాట్ నెంబర్ 256 నుండి రోడ్ నెంబర్ 8/1 వరకు అవసరమైన చోట్ల కొత్త డ్రైనేజీ పైప్ లైన్ వేయుటకు నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని జలమండలి మేనేజర్ సిరివెన్నెల కాలనీ వాసులకు తెలిపారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు వారి అసోసియేషన్ తరపున మరియు కాలనీ వాసుల తరపున నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి, జలమండలి ఎండి అశోక్ రెడ్డి, జలమండలి డి జి యం రాజగోపాల్, జల మండలి మేనేజర్ సిరివెన్నెలలకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ నార్త్ కాలనీలో ఆ రోడ్లో నివసించే ఇంటి యజమానులు కొత్త డ్రైనేజీ లైన్ వేయబోతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కాలనీ అసోసియేషన్ సభ్యులు రాజేందర్ రెడ్డి, వేణుగోపాల్, ప్రసాద్, అన్నం రాజు, శ్రీనివాస్, ప్రభాకర్, చక్రధర్, కృష్ణ, కోటేశ్వరయ్య లతోపాటు ఆ రోడ్ లోని కాలనీ యజమానులు వెంకటరామిరెడ్డి,ఖలీల్, ప్రసాద్, ఆంజనేయులు, లక్ష్మణరావు, రాములు, వెంకట్, మోహన్, అనిల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పోగుల రాంబాబు మాట్లాడుతూ వైదేహి నగర్ నార్త్ కాలనీలోని వివిధ రోడ్లలో ఉన్న డ్రైనేజీ సమస్యలు, మరమ్మత్తులు మరియు వేయ వలసిన కొత్త డ్రైనేజ్ పైప్ లైన్ల గురించి కూడా మేనేజర్ తో చర్చించడం జరిగిందని, వెంటనే వారు స్పందించి సాధ్యమంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు.




## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలని శేర్లింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ ఏఐటీయూసీ చందు ఏఐసిటియు దానయ్య కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మతోన్మాదులకు అనుకూలంగా పనిచేస్తుంది పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నది కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తున్నది శ్రామిక వర్గానికి ఉపాధి లేకుండా చేస్తున్నది సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి కానీ పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకుంటుంది కావున రేపు 9 న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను యావత్తు ప్రజలు సమ్మెలో పాల్గొనాలని వామపక్ష కార్మిక సంఘాలు ఐక్యవేదిక పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుకారం నాయక్ రాంబాబు వెంకటేశ్వరరావు రామకృష్ణ రాములు తదితరులు నాయకులు పాల్గొన్నారు.




## బిజెపి రథసారధి రామచందర్ రావుని కలసి బిజెపి నాయకులు

కల్వకుర్తి ఊర్కొండ జూలై 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- భారతీయ జనతా పార్టీ నూతన రథసారథిగా బాధ్యతలు స్వీకరించిన రామచందర్ రావుని సోమవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ బీజేపీ యువ నాయకులు బోల్గం దివాకర్ గౌడ్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంటుంది.కావున మీరు సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేయాలి అని తెలియజేశారు.



## ఉపాధి హామీ పనులు తనిఖీ

మందమర్రి జులై 7: వార్త మిర్రర్ ప్రతినిధి : మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పలు పనులను కేంద్ర బృందం తనిఖీ చేసింది. సోమవారం మండలంలోని బొక్కల గుట్ట, పులిమడుగు, అందుగుల పేట, సారంగపల్లి, శంకర్ పల్లి, చిర్రకుంట, ఆదిల్ పేట, మామి డిగట్టు, పొన్నారం, వెంక టా పూర్ గ్రామపంచాయతీ లలో 2023, 2024 సంవత్స రాలలో చేపట్టిన పలు పనులను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించా రు. భూగర్భ జల వనరుల శాఖ అధికారి(సైంటిస్ట్) కె రాంబాబు ఆధ్వర్యంలో మండలంలోని 10 గ్రామపం చాయతీ లను మూడు బృందాలుగా విభ జించి తనిఖీలు చేశారు. ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, డిఆర్డిఏ కార్యాల యం అధికారులు మధు, కుమార్, ఏపీఓ రజియా సుల్తానా, సదానందం, మధు, ఈసీ మధు, టిఏ రాజమల్లు, కుమార్, తిరుమల్ గౌడ్ గారు , ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు చెట్టి సత్య నారాయణ, లింగాల రాజేందర్, భూక్యా భూమా పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్‌రావుని మర్యాదపూర్వకంగా కలిసిన కొలన్ శంకర్‌రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 7 ... సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణుల బృందం తెలంగాణ నూతన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్ప గుచ్ఛం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ లో భవిష్యత్తు బిజెపిదే అధికారం అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయింది మహాలక్ష్మి, తులం బంగారం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ వంటి పథకాలను అమలు చేయడం లేదు కొత్త పెన్షన్ పెంపు లేదు ఫీజు రీయింబర్స్ లేదు నిరుద్యోగ భృతి లేదు ఇలాంటి పథకాలు అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి, బిజెపి నాయకులు శ్రీ కోడూరి సోమేశ్వర్, కాశీనాథ్, మల్లికార్జున్ , జగన్ ముదిరాజ్, శివరాం రెడ్డి, నర్సింహ , రాజేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సురేష్, ఇంద్రజీ, నరేందర్ రెడ్డి, జంగం పాల్గొన్నారు



## మియాపూర్ నూతన సి.ఐ పి.శివప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి శ్రేణులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు మియాపూర్ పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన సీఐ పి శివ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాల తో సత్కరించి, శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాణిక్యరావు, గుండె గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, విజయేందర్ సింగ్ ,జాజీరావు శీను,రాము, రవికాంత్, డేవిడ్,నరేష్, మొదలగు వారు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### డిసి జగన్ ఏఎల్ఓల పనితీరు పరిశీలన.. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

కాప్రా,వార్త మిర్రర్,జూన్ 7:మలేరియా సిబ్బంది పనితీరును సోమవారం చర్లపల్లి డివిజన్లోని ఇండస్ట్రియల్ కాలనీలో డిసి జగన్ పరిశీలించి సీజనల్ వ్యాధులపై మలేరియా సిబ్బంది అవగాహన కల్పిస్తుంది లేనిది అడిగి తెలుసుకున్నారు.డిసి జగన్ మాట్లాడుతూ మలేరియా సిబ్బంది వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున సిబ్బంది ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ఇంటి యజమాలకు అవగాహన కల్పిస్తూ లార్వా నిలువలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి.రమేష్ పాల్గొని మలేరియా సిబ్బంది వీధుల నిర్వహణపై డిసీకి వివరించారు.కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.



## వాసవి మిత్ర మండలి సేవలు భేష్:ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,జూన్ 7:వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో దాతల సహకారంతో సోమవారం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల లో విద్యార్థినీ విద్యార్థులకు రాత పుస్తకాల ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై బాలబాలికలకు పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో మందికి ఆదర్శంగా ఉందన్నారు. చదువుకునే పేద విద్యార్థులకు సహాయం చేయడం భేష్ అని అన్నారు.వాసవి మిత్రమండలి సభ్యులు మాట్లాడుతూ గతంలో కుషాయిగూడ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ ఈ కొనసాగింపుగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజ్ గుప్తా,ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా,కోశాధికారి రామిణి తిరుమలేష్ గుప్తా,కార్యనిర్వాక కార్యదర్శి గంప కృష్ణ గుప్తా,సహకరించిన దాతలు పెద్ది నాగరాజు గుప్తా,అమర కృష్ణ గుప్తా,అనుములు నర్సింగ్ రావు గుప్త,బచ్చు నగేష్ గుప్తా,రాయల శ్రవణ్ కుమార్ గుప్తా, రాయికంటి ముత్యాల గుప్తా,ఉప్పల శ్రీనివాస్ గుప్తా,చందా సంతోష్ గుప్తా,కూర శ్రీనివాస్ గుప్తా,ఎనిశెట్టి మురళి గుప్తా,వి.బి.వి.కృష్ణ గుప్తా,వై.వి.యు నాగేశ్వరరావు గుప్తా, మాచర్ల హనుమంతరావు గుప్తా,లింగా రామచంద్ర గుప్తా,చంద్రగిరి తారకేశ్వర్ గుప్తా, బెల్దే భగవాన్ గుప్తా,దిడిగం కైలాసం గుప్తా, రాయల సంతోష్ గుప్తా,అర్థం శ్రీనివాస్ గుప్తా, జగ్గయ్యగారి బాలలింగం గుప్త,రాజూరి జగదీష్ గుప్తా,బిల్దే నాగరాజు గుప్తా, సముద్రాల హరినాథ్ గుప్త,ఉపాధ్యక్షులు తాటి శ్రీనివాస్ గుప్తా,కార్యదర్శి బాచెల్లి నవీన్ గుప్తా,కార్యవర్గ సభ్యులు మిర్యాల అరుణ్ గుప్త,సభ్యులు కండే శివగుప్త,కూర శ్రీనివాస్ గుప్త,నాయకులు దప్పు గిరిబాబు,మహేష్ గౌడ్,బోడిగే రాజు,ఎనికిరాల నర్సింహ్, బాలరాజు,రవి,ప్రధానోపాధ్యాయురాలు నందిని పాల్గొన్నారు.



## సన్న వడ్ల బోనస్ హామీ రైతుల కష్టానికి తూట్లు..

### ::: ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

కల్వకుర్తి ఊర్కొండ జూలై 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షులు కే. రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ (ఎమ్మార్వో) కి ప్రభుత్వం అందించాల్సిన సన్న వడ్లకి క్వింటాలికి 500 బోనస్ అందించాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూరైతులు కష్టపడి చెమటోడ్చి పండించిన పంటకి బోనస్ రానందున రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మితే మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో రైతులు పండించిన సన్నరకం ధాన్యాన్ని బయట అమ్మ కుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. క్వింటాలు ధాన్యానికి అధికంగా తరుగుపోతున్నా బోనస్ వస్తుందనే ఆశతో కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే మద్దతు చెల్లిస్తోందని ఆశపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే బోనస్ ఇస్తామని, రెండు రోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పిన మాటలను రైతులు గుర్తు చేస్తున్నారు. వడ్లు విక్రయించాక నెలల తరబడి ఎదురుచూస్తున్నా బోనస్ డబ్బులు మాత్రం వేయడం లేదని మండిపడుతున్నారు. రోజూ బ్యాంకుకు వెళ్లి బ్యాలెన్స్ చూసుకుంటున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బోనస్ అందించాలని కోరారు. అదే విధంగా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి,జర్నల్ సెక్రటరీలు పరుశురాం, బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు శివ, ప్రవీణ్ రెడ్డి,దళిత మోర్చా అధ్యక్షులు రాములు,కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట రెడ్డి,యువ మోర్చా అధ్యక్షులు పూర్ణచందర్ రెడ్డి,నీలకంఠేశ్వర్ రెడ్డి,ధర్మ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,రవి రమేష్, ముత్యాలు,సందీప్, ఆంజనేయులు,బాలస్వామి గౌడ్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



## వి.ఎస్ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ను ప్రారంభించిన..శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 7 ... మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో డాక్టర్ రామ్ ప్రదీప్ నూతనంగా ఏర్పాటుచేసిన వి.ఎస్ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, మాజీ కార్పొరేటర్లు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, బీమ్ రాజ్, విజయలక్ష్మి రాజు, రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దేవరకొండ జూలై 07 వార్త మిర్రర్ ::::దేవరకొండ పట్టణంలో సోమవారం నాడు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్ ఎదుట ఎమ్మార్పీఎస్ జెండా నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 31 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేసి ప్రాణాలు అర్పించిన నా మాదిగ అమరవీరులకు మొన్న జరిగిన వర్గీకరణ మాదిగ జాతి అమరవీరులకు అంకితం తెలంగాణ రాష్ట్రంలో డబ్బులు కొట్టేవారికి చెప్పులు కుట్టేవారికి కుల వృత్తి పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని మరియు రాష్ట్రంలో పరిశుద్ధ కార్మికులు ఎక్కువగా ఉన్నది దళితులే కాబట్టి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఆరోగ్య భీమ ప్రభుత్వం చేపట్టాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొట్ట మురళి మాదిగ మాట్లాడారు రానున్న రోజుల్లో స్టేట్ కమిటీ ఏ కార్యచరణ తీసుకున్న దేవరకొండ నియోజకవర్గ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ దేవరకొండ మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ కుమార్ మండల నాయకులు తరి గోవర్ధన్ కుక్కల మల్లయ్య దర్శనం శివ అంకురి బిక్షమయ్య కుక్కముడి లక్ష్మయ్య అంజి సోను తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయంలో షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 7 ... మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న హనుమాన్ దేవాలయంలో రూ.15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న షెడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయ పరిసరాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించే దిశగా ఈ నిర్మాణం చేపట్టబడుతోంది. భక్తులు వేసవిలో ఎండ, వర్షాకాలంలో తడిచే సమస్యల నుంచి విముక్తి పొందేలా ఈ షెడ్ తో ప్రయోజనం ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## అక్రమాలకు పాల్పడుతున్న సివిల్ సప్లై అధికారిని అరెస్ట్ చేసిన అవినీతి నిరోధక శాఖ



మిర్యాలగూడ జూలై 7:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ ఎస్కే జావేద్ ను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. సివిల్ సప్లైస్ శాఖ అక్రమ పిడిఎస్ బియ్యం రవాణా వాహనాలు సీజ్ చేయడం జరిగింది. వాటిని విడుదల చేసేందుకు లక్ష రూపాయలు వాహనదారుడిని డిమాండ్ చేశారు. దీంతో విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అతన్ని సస్పెండ్ చేశారు. అప్పటినుండి పరారీలో ఉండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు గాలించి పట్టుకున్నారు. నిందితుడిని ఎసిబి కోర్టులో హాజరు పరచినట్లు తెలిసింది.



## సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు

హయత్ నగర్ వార్తా మిర్రర్ ప్రతినిధి హయత్ నగర్ కోర్టు ఆవరణలో ఉన్న సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్ ఆఫీసులో రామ్మోహన్ సాగర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, గవర్నమెంట్ ప్లీడర్ సురేందర్ రెడ్డి, సత్యనారాయణ, మంచాల శంకర్, ఎం ప్రవీణ్, యాదగిరి, శ్రీను, శివ, జి శ్రీనివాస్ రెడ్డి, మహాత్మ, మెట్రోపాలిటీ అడ్వకేట్, సెవెంత్ మెడిసినల్ అడ్వకేట్ తదితరులు సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్ కు జన్మదిన శుభాకాంక్షలు. తెలిపారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ్మోహన్ సాగర్ కోర్టు నియమాలను, నిబంధనలను పాటిస్తూ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తూ. న్యాయవాదుల సంక్షేమానికి న్యాయవాదుల ఐక్యతకు కృషి చేస్తున్నారని తెలిపారు న్యాయవాద వృత్తిలో మరింత ఉన్నత శిఖరాలను అవరోధించాలని వారు తెలిపారు

## బాలాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించిన బోర్రరవి మాదిగ



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 7 ... రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బాలాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బాలాపూర్ మండల్ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ బోర్ర రవి మాదిగ పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమాజానికి ఇన్ని విజయాలు సాధించిన దండోరా దళపతి మందకృష్ణ మాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మందకృష్ణ మాదిగ పుట్టుక ఈ సమాజానికి ఒక వరం. నీ పుట్టుకతో ఈ సమాజానికి సాధించిన విజయాలు ఎనోనీ పుట్టుక కోటి మంది మాదిగల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది 30 లక్షల మంది వితంతువుల కన్నీళ్లు తుడిచింద 60 లక్షల మంది ముసలి వాళ్లకు భరోసానిచ్చింది చిల్లులు పడ్డ పసిపిల్లల గుండెలకు ప్రాణం పోసింది పేదవాడి జీవనానికి ఆరోగ్య శ్రీ పథకాన్ని సాధించిపెట్టింద నువ్వు సాధించిన విజయాలు ఎన్నో ,ఎన్నెన్నో అని కొనియాడారు ఈకార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఉద్యమ నాయకులు బాలింగని జంగయ్య ఎర్ర జగన్ జొన్నాడ యాదయ్య బీసీ నాయకులు అంజా బాలరాజ్ మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ గడ్డం వెంకటేష్ బోయిని ఎల్లన్న మాదిగ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నా వారు శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ మాదిగ అధ్యక్షులు మాజీ పుటగల రాము మాదిగ దండోరా సోషల్ మీడియా ఆనంద్ మాదిగ డీకే నరసింహ మాదిగ జంగిలి సంజీవ మాదిగ జనార్దన్ మాదిగ మహిళా నాయకురాలు ఇందిరా మాదిగ అరుణ్ అక్క వంక ప్రభాకర్ మాదిగ కపాటి నరసింహ మాదిగ పాల్గొన్నారు

## ఘనంగా ఎం ఆర్ పి ఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :ఎమ్.ఆర్.పి.ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న పుట్టిన రోజు సందర్భంగా శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ సిద్ధిక్ నగర్ లో అంబేద్కర్ సర్కిల్లో డివిజన్ నాయకులు జగపతి అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో జాతీయ సీనియర్ నాయకులు కుమ్మరి సత్యనారాయణ మాదిగ తిరుపతి రెడ్డి,భాస్కర్ ఆర్య వైశ్య,యాదయ్య గౌడ్, సాగర్ చౌదరి,రవీందర్ రెడ్డి,రాము యాదవ్,యాదగిరి యాదవ్,నందు మాదిగ,నయిమ్ భాయ్,గణపతి,దిలీప్,వరలక్ష్మి మాదిగ,సరోజ చిందు కులంశేఖర్ చిందు కులం,రాము మాదిగ,బసవరాజు మాదిగ,సదర్ సాయి,శేఖర్ మాదిగ,దాసు మాదిగనర్సింగ్ మాదిగ,కృష్ణ మాదిగ, రఘులు అందరూ కలిసి పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ, చేయడం జరిగింది. అనంతరం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియచేసుకోవడం జరిగింది. అనంతం బస్తి పెద్దలకు శ్రేయోభిలాశులకు సన్మానం చేయడం జరిగింది. అనంతరం ఎం ఆర్ పి ఎస్ సీనియర్ జాతీయ నాయకులు కుమ్మరిసత్యనారాయణ మాదిగ మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ 30 ఏండ్ల పోరాటాన్ని వాస్తవాలను ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితాలను ఆరోగ్య శ్రీ పథకం, ఎలా వచ్చింది, వృద్ధులు, వితంతులు, వికలాంగులు పింఛన్లు ఎలా వచ్చాయి, రేషన్ బియ్యం పెంపు, ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్ లలో రిజర్వేషన్లు పెంపు, ఆర్ టీ సి సంస్థను కాపాడుకోవడం,మరి ఎన్నో విషయాలను తెలియచేయడం జరిగింది... రాబోయే రోజుల్లో సామాజిక ఉద్యమానికి అందరూ తోడు అండగా ఉండాలని ఐత రమేష్ మాదిగ, కోడిచెర్ల ప్రేమ్ కుమార్ మాదిగ లు పిలుపు ఇవ్వడం జరిగింది



## ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 7 ... మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది. అప్పటి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీసుకున్న ప్రత్యేక మద్దతుతో, రైతులకు ఎకరా నష్టానికి ఒక గుంట భూమి చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆ విజ్ఞప్తిని అంగీకరించిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించబడుతున్న సందర్భంలో, కందుకూరు మండల బిఆర్ఎస్ నేతలు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## టిఫిన్ సెంటర్లో మద్యం అమ్మకాలు గుర్తించి సీజ్ చేసిన అధికారులు



మిర్యాలగూడ జూలై 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోనీ రవీందర్ నగర్ లోని రైల్వే స్టేషన్ రోడ్డు పక్కన గల శబరిష హోటల్ టిఫిన్ సెంటర్ వద్ద హోటల్ యజమాని అక్రమంగా బీర్లు, విస్కీ కలిగి ఉండి హోటల్ లో అమ్ముచున్నారనే సమాచారం పై హోటల్కు వెళ్లి తనిఖీ రూరల్ పోలీసులు సోమవారం తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు. హోటల్ యజమాని బాణాల శ్రీనివాస్ రెడ్డి తన హోటల్లో సుమారు 31 లీటర్ల వివిధ రకాల పేర్లు, 28 లీటర్ల వివిధ రకాల విస్కీ బాటిల్లను అక్రమంగా కలిగి ఉండగా పంచనామ నిర్వహించి స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.



## యోగ శిక్షకులు చిలువేరు సైదులుకు సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ సత్కారం

### ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి...చిరువేరు సైదులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన యోగ శిక్షకులు చిలువేరు సైదులుకు సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ 4వ సంవత్సరం వేడుకల సందర్భంగా స్వాములవారి లింగోటంలో యోగా గురించి విస్తృతంగా ప్రమోట్ చేస్తున్నందుకు గాను గుర్తింపుగా పొందిన చిలువేరు సైదులుకు సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ గుర్తింపు పురస్కారాన్ని అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా చేయడం వలన మానసిక ఒత్తిడి ఆందోళన దూరమవుతాయని ప్రాణాయామం చేయడం వలన రుగ్మతలను తొలగించుకోవచ్చని మానసికంగా శారీరకంగా ఆధ్యాత్మికతను పెంపొందించుకోవచ్చు అని ప్రతి ఒక్కరు జీవితంలో ఒక గంట పాటు యోగాకు సమయం కేటాయించాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే యోగాని జీవితంలో భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగినది. నేను చేసినటువంటి సేవకు గుర్తింపుగా ఇచ్చినటువంటి పురస్కారానికి సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ చైర్మన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగినది అన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాలీ పట్టివేత



మిర్యాలగూడ జూలై 7:- (వార్త మిర్రర్) ఆలగడప గ్రామ శివారులో అక్రమముగా సోమవారం ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఆలగడప గ్రామ శివారులో పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ఒక ట్రాక్టర్ లో ఇసుక నింపుకొని వస్తూ పోలీస్ వారిని చూసి ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ట్రాలీ ని అక్కడే వదిలి ఇంజన్ తో పాటు పారిపోయినాడు, ట్రాక్టర్ ట్రాలీ కి ఎటువంటి నెంబర్ లేదు. అట్టి ట్రాక్టర్ డ్రైవరు యాజమాని వివరాలు తెలుసుకోనగా ఆలగడప గ్రామానికి చెందిన డ్రైవరు కత్తుల జగన్ యాజమాని ట్రాక్టర్ ట్రాలీని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్, యాజమానిపై కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాన్ని అదుకున్న సిలువేరు సైదులు

సంస్థాన్ నారాయణపూర్ జులై 07:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంకు చెందినటువంటి యోగ శిక్షకులు సిలువేరు సైదులుకు సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్, స్వాములవారి లింగోటం నాల్గవ సంవత్సరం వేడుకల సందర్భంగా యోగా గురించి విస్తృతంగా ప్రమోట్ చేస్తున్నందుకు గాను గుర్తింపుగా సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ గుర్తింపు పురస్కారాన్ని అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా చేయడం వలన మానసిక ఒత్తిడి ఆందోళన దూరమవుతాయని ప్రాణాయామం చేయడం వలన రుగ్మతలను తొలగించుకోవచ్చని మానసికంగా శారీరకంగా ఆధ్యాత్మికతను పెంపొందించుకోవచ్చు అని ప్రతి ఒక్కరు జీవితంలో ఒక గంట పాటు యోగాకు సమయం కేటాయించాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే యోగాని జీవితంలో భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగినది. నేను చేసినటువంటి సేవకు గుర్తింపుగా ఇచ్చినటువంటి పురస్కారానికి సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ చైర్మన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగినది.



## కేజీబీవీ పాఠశాలలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవు

మిర్యాలగూడ జూలై 7:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ మండలం అవంతిపురంలోని కెజిబివినీ పరిశుభ్రంగా ఉంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం కెజిబివినీ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిలో వంట చేసే విధానం వంటకు ఉపయోగించే సరుకులు నాణ్యమైనవా కాదా కూరగాయల నాణ్యత పరిశీలించారు. పరిసరాలు వంట చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు డ్రైనేజ్, పాఠశాలకు క్రీడా మైదానం ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం పాఠశాల రికార్డులు తనిఖీ చేయడం జరిగింది ఉపాధ్యాయులు బోధన చేసేటప్పుడు విద్యార్థినిలను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ పార్వతిని ఉపాధ్యాయులను సూచనలు చేశారు. పిచ్చి మొక్కలు తొలగించాలని కోరారు. మధ్యాహ్నం విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు